మీ వార్త మాకు పంపండి: 92949 92992

14.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 62

TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

సాయంకాల పత్రిక www.telanganacapitalnews.com

పేజీలు 5


**ముందుకు సాగని గంగుల కలల ప్రాజెక్టు పనులు** ఎన్నికల ముందు నిర్వహించిన టెండర్లు క్యాన్సిల్..?

సబర్మతి స్థాయిలో డెవలప్ చేస్తామన్న గత ప్రభుత్వం **టెండర్లను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఇప్పటివరకు 60శాతం పనులు పూర్తి** అధికారంలో లేకపోవడంతో నిర్లక్ష్యంగా వదిలేసిన కమలాకర్

TELANGANA CAPITAL **EXCLUSIVE**

# మానేరు రివర్స్ ఫ్రంట్



(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

మాజీ మంత్రి, ప్రస్తుత కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కలల ప్రాజెక్టు పనులకు బ్రేక్ పడిందా..? గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రారంభించిన పనులు ఎక్కడికక్కడ నిలిచిపోనున్నాయా..? నగర, జిల్లా ప్రజలకు పర్యాటకం అందుబాటులోకి వస్తుందనుకున్న ఆశలు నీరుగారే ప్రమాదం ఉన్నదా..? అసెంబ్లీ ఎన్నికలకు ముందు టెండర్ పిలిచి ప్రారంభించని పనులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తామని ప్రకటించడంతో మానేరు రివర్ ఫ్రంట్ పురోగతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కరీంనగర్ దిగువ మానేరు జలాశయం ఉపయోగించి కొనసాగుతున్న మానేరు రివర్ ఫ్రంట్ పనుల్లో మొదటి దశలో ఇప్పటివరకు 60 శాతం పూర్తిచేశారు. రెండో దశపై మాత్రం నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందా? లేదా అనే సందిగ్ధత నెలకొంది. దీంతో మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు కాస్త 'రివర్స్' పోయేలా కనిపిస్తోంది.

మిగతా 2









TELANGANA CAPITAL
EXCLUSIVE



# మానేరు 'రివర్స్' ఫ్రంట్

## ముందుకు సాగని గంగుల కలల ప్రాజెక్టు పనులు

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్) మాజీ మంత్రి, ప్రస్తుత కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కలల ప్రాజెక్టు పనులకు బ్రేక్ పడిందా..? గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రారంభించిన పనులు ఎక్కడికక్కడ నిలిచిపోనున్నాయా..? నగర, జిల్లా ప్రజలకు పర్యాటకం అందుబాటులోకి వస్తుందనుకున్న ఆశలు నీరుగారే ప్రమాదం ఉన్నదా..? అసెంబ్లీ ఎన్నికలకు ముందు టెండర్ పిలిచి ప్రారంభించని పనులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తామని ప్రకటించడంతో మానేరు రివర్ ఫ్రంట్ పురోగతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కరీంనగర్ దిగువ మానేరు జలాశయం ఉపయోగించి కొనసాగుతున్న మానేరు రివర్ ఫ్రంట్ పనుల్లో మొదటి దశలో ఇప్పటివరకు 60 శాతం పూర్తిచేశారు. రెండో దశపై మాత్రం నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందా? లేదా అనే సందిగ్ధత నెలకొంది. దీంతో మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు కాస్త 'రివర్స్' పోయేలా కనిపిస్తోంది.

### గతేడాదే ప్రతిపాదనలు..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మానేరు వాగుపై రూ.కోట్లు వెచ్చించి తీగల వంతెన నిర్మాణం చేపట్టి కరీంనగర్‌కు కొత్త అందాలు తీసుకొ చ్చింది. దీనికి అనుగుణంగానే వంతెన కింది భాగంలో మానేరువా గులో నీటిని నిల్వ చేసి పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పడవ ప్రయాణం, వాటర్ ఫౌంటెయిన్ ఇతర పనులు చేపట్టి పూర్తి చేయాలని అప్పటి మంత్రి గంగుల కమలాకర్ నిర్ణయించారు. గతేడాది నీటి పారుదల, పర్యాటక శాఖల సమన్వయంతో దిగువ మానేరు జలాశయం నుంచి తీగల వంతెన వరకు సుమారు 3.78 కిమీ పనులు చేపట్టాలని భావించి.. ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించారు. అయితే.. ఎన్నికల ముందు పనులు చేపట్టకపోవడంతో కోడ్ వచ్చింది. దాంతో ఆ పనులకు బ్రేక్ పడింది. ఇదిలా ఉండగా.. రాష్ట్రవ్యాప్తంగా రూ.11,500 కోట్ల పనులను రద్దు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. అందులో కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ పనులు సైతం ఉన్నట్లు తెలిసింది. ఎన్నికలకు ముందు ఆగమాగం టెండర్లు పిలిచినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుండడంతో వాటిని రద్దు చేయాలనే ఆలోచన తో ఉన్నట్లుగా తెలిసింది. దీంతో ఇప్పుడు అయో మయం నెలకొంది. అయితే.. మొదటి దశ ప నులు జరుగుతుండగానే.. రెండో దశ పనులకు టెండర్ పిలిచినందున వీటిని కొనసాగించాలని బీఆర్ఎస్ నుంచి వినిపిస్తున్న డిమాండ్.

### రూ.410 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు

కరీంనగర్‌లో నిర్మిస్తున్న మానేరు రివర్ ఫ్రంట్ ప్రపంచంలోనే అత్యాధునికమైనదని.. ఆ ప్రాంతాన్ని ఒక గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని గతంలో అప్పటి మంత్రి గంగుల కమలాకర్ చెప్పారు. గుజరాత్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్ కంటే.. మానేరు రివర్ ఫ్రంట్ అత్యంత అద్భుతంగా ఉండబోతోందని ఆయన స్పష్టం చేశారు. మానేరు నది వద్ద రెండు దశల్లో ఈ రివర్ ఫ్రంట్ నిర్మిస్తామని.. మొదటి దశలో 3.5 కిలోమీటర్లు, రెండో దశలో 6.25 కిలోమీటర్ల మేర ఉండనున్నదని చెప్పారు. ఇందుకోసం రూ.410 కోట్ల వ్యయం అవుతుందని అన్నారు. ఎంఆర్ఎఫ్‌లో భాగంగా ఒక పెద్ద ఫౌంటెయిన్ కూడా ప్రారంభం అయ్యిందని ఆ సందర్భంలో వెల్లడించారు. మానేరు రివర్ ఫ్రంట్ కోసం రూ.310 కోట్లు, పర్యాటకానికి మరో రూ.100 కోట్లు కేటాయించినట్లు గంగుల వెల్లడించారు. స్పీడ్ బోట్ల కోసం రూ.10 కోట్లు, ఎల్లమ్మ దేవాలయం వద్ద ఎంట్రన్స్ ప్లాజా నిర్మాణానికి మరో రూ.10 కోట్లు ఖర్చు పెడుతున్నామని అన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ మరింత సుందరంగా తీర్చి దిద్దడానికి మరో రూ.250 కోట్లు అప్పటి సీఎం కేసీఆర్ మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఫ్రంట్‌కు ఇరువైపులా పార్కులు, వాటర్ ఫౌంటేన్స్, థీమ్ పార్కులు, వాటర్ స్పోర్ట్స్, మ్యూజికల్ ఫౌంటేన్స్, ఆట స్థలాలు, గార్డెన్స్ లాంటివి ఏర్పాటు చేస్తారు. మానేర్ రివర్ ఫ్రంట్‌లో 12 నుంచి 13 ఫీట్ల లోతు వరకు నీరు నిల్వ ఉంటుంది. ఇందులో స్పీడ్ బోట్లు, క్రోజ్ బోట్లు పర్యాటకులకు ఆకర్షణగా, ఆహ్లాదాన్ని కలిగిస్తాయి.

### ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఫౌంటెయిన్..

కరీంనగర్‌లో ఇన్‌స్టాల్ చేయబోయే ఫౌంటెయిన్ ప్రపంచంలోనే మూడోఅతిపెద్దది కావడం విశేషం. మొదటిది దక్షిణ కొరియాలోని సియోల్‌లో, రెండోది చైనాలోని షాంఘైలో మూడోది మన కరీంనగర్‌లోనే కావడం గమనార్హం. నీటి మీద 100 మీటర్ల ఎత్తున నిర్మించనున్న ఈ ఫౌంటెయిన్‌కు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. రాత్రిపూట అందమైన రంగులు చిమ్మే లైటింగ్‌తోపాటు, సంగీతానికి అనుగుణంగా 150 మీటర్ల కన్నా ఎక్కువ ఎత్తుతో నీరు పైకి చిమ్మడం పర్యాటకులను ముగ్ధులను చేస్తుంది. భారతదేశ, తెలంగాణ చరిత్రలను తెలియజేసేలా పలు లఘుచిత్రాలను ప్రదర్శించే వీలు ఫౌంటేన్‌లో ఉండటం దీని ప్రతేకత. ఇందులో కేవలం ఫౌంటెయిన్‌కే రూ.70 కోట్లు వెచ్చించడం గమనార్హం.

### మొదటి దశలో రూ.308 కోట్లు..

మానేరు రివర్ ఫ్రంట్ పనుల్లో భాగంగా మొదటి దశలో రూ.308 కోట్ల వ్యయంతో ఇప్పటివరకు 60 శాతం పనులు పూర్తి చేశారు. మొత్తం 2.6 కి.మీ పనులు చేపడుతున్నారు. రెండు వైపులా గోడలు, ప్లాట్‌ఫాంకు సంబంధించిన రోడ్డు పనులు, నీరు వెళ్లే ప్రాంతాలలో రాళ్లను తొలగించడం వంటి పలు రకాల పనులకు నిధులు ఖర్చు చేశారు. గోడల పనులు తుది దశలో ఉన్నాయి. మిగతా పనులకు మాత్రం ఆటంకం కలిగినట్లుగా తెలుస్తోంది.

### రెండో దశలో రూ.234.72 కోట్లు

జిల్లాలోని దిగువ మానేరు జలాశయంలో రూ.234.72 కోట్ల వ్యయంతో 1.18 కిలోమీటర్లు అంటే 1100 మీటర్ల పనులను పూర్తి చేయాలని, ఇందులోనే నీటిని ఆపే గోడలు, బ్యారేజీ పనులతోపాటు కరీంనగర్ నగర వీధుల నుంచి వచ్చే మురుగునీరు బొమ్మకల్ వరకు చేర్చేందుకు ప్రత్యేక కాలువ నిర్మించాల్సి ఉంది. రెండో దశ పనులకు ఎన్నికల ముందే ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండర్ కోసం ప్రభుత్వానికి పంపించారు. ఇప్పటి వరకు ఆ విషయంలో స్పష్టత రాలేదు. 2024లో ఈ పనులను పూర్తి చేయించి మానేరు రివర్ ఫ్రంట్‌ను ప్రారంభించా లని గత ప్రభుత్వం నిర్ణయించింది. నీటి పారుదల శాఖ ద్వారా పనులు పూర్తి కాగానే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పనులు చేయాల్సి ఉంది. దీనికి అనుకొనే హెూటళ్ల నిర్మాణం జరగాలి. ఇదంతా పూర్తయితే ఉత్తర తెలంగాణలోనే కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్, తీగల వంతెన ప్రాంతం పర్యాటకానికి కేంద్రంగా నిలవనుంది.

### రివర్ ఫ్రంట్ ఫైల్స్ చోరీ

ఇదిలా ఉండగా.. ఇటీవల తిమ్మాపూర్ మండలం లోయర్ మానేర్ డ్యామ్ సమీపంలోని నీటిపారుదల శాఖ కార్యాలయం (డివిజన్ 5, సర్కిల్ 2)లో చోరీ జరిగింది. అయితే.. రివర్ ఫ్రంట్ నిర్మాణంలోనూ ప్రస్తుత ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి పలు అనుమానాలు ఉన్నాయి. దాంతో ఆ దిశగా విచారణ సైతం చేపట్టేందుకు రెడీ అయినట్లుగా అప్పట్లో చర్చ జరిగింది. ఆ క్రమంలో మానేర్ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు సంబంధించిన డిజిటల్ డేటా ఫైల్స్ చోరీకి గురైనట్లు సమాచా రం. ఓ అధికారి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టా రు. గుర్తుతెలియని వ్యక్తుల బృందం డిజిటల్ డేటాను దొంగి లించడమే కాకుండా ఆవరణలోని అల్మారా మరియు కం ప్యూటర్‌లను ధ్వంసం చేశారు. ఇరిగేషన్ కార్యాలయం లో చోరీకి గురైన వాటిలో ఐదు మానిటర్లు, నాలుగు సీపీయూ క్యాబినెట్లు, రెండు ప్రింటర్లు ఉన్నట్లు పోలీ సులు తెలిపారు. ఇదిలా ఉంటే.. దొంగిలించ బడిన డేటా యొక్క హార్డ్ కాపీలు తమ వద్ద ఉన్నాయని ఇరిగేషన్ అధికారులు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో పాత పనులపై విచారణ చేపట్టిన తరువాతనే రెండో దశ టెండర్లకు పర్మి షన్ ఇస్తారా..? లేదంటే పాత వాటికే పచ్చజెండా ఊపి పనులను కంటి న్యూ చేస్తారా..? అనేది తెలియకుండా ఉంది.

### పట్టించుకోని గంగుల

గత ప్రభుత్వం హయాంలో దగ్గరుండి మరీ మానేరు రివర్ ఫ్రంట్ పనులు చేయించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రస్తుతం ఆ ప్రాజెక్టును పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ఆయన సైతం ఈ అంశాన్ని పక్కన పెట్టినట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. గవర్నమెంటుతో మాట్లాడి రెండో దశ టెండర్లు పూర్తిచేయించి.. పనులు తొరగా కంప్లీట్ చేయించాల్సిన ఎమ్మెల్యే మిన్నకుండడంపై ప్రజలు విమర్శిస్తున్నారు.



## చరిత్రలో ఈ రోజు జూన్ 15 శనివారం

### సంఘటనలు

**1215:** ఇంగ్లాండ్ రాజు, కింగ్ జాన్, 'మాగ్నా కార్టా' మీద తన ఆమోదం తెలుపుతూ, తన సీల్ (రాజ ముద్ర) వేసాడు.
**1991:** రాజీవ్ గాంధీ హత్య కేసులో, నళిని, మురుగన్ అనే ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేసారు.
**1908:** కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆరంభము.
**1877:** యునైటెడ్ స్టేట్స్ మిలిటరీ అకాడమీ నుండి నల్ల జాతికి చెందిన మొట్టమొదటి పట్టభద్రుడుగా హెన్రీ ఒ.స్మెయిన్ ఫ్లిప్పర్.
**1844:** 'ఛార్లెస్ గుడ్ ఇయర్', రుబ్బర్ ని వల్కనైజింగ్ చేసే పద్ధతికి, పేటెంట్ పొందిన రోజు.
**1836:** ఉత్తర అమెరికా యొక్క 25వ రాష్ట్రంగా ఆర్కాన్సాస్ ఆవిర్భావం.
**1808:** 'జోసెఫ్ బోనపార్టె' స్పెయిన్ కి రాజు అయ్యాడు.
**1785:** ప్రపంచంలో మొట్ట మొదటి విమాన ప్రమాదం (హాట్ ఎయిర్ బెలూన్ పేలిపోవటం) ఇంగ్లీష్ ఛానెల్ దాటే ప్రయత్నంలో జరిగింది. ఆ హాట్ ఎయిర్ బెలూన్ లో ప్లీన్ ఫ్రాంకోయిస్ పిలాట్రె డి రోజీర్, కో పైలెట్, అతని సహచరుడు పియర్ రొమెయిన్ ఉన్నారు.
**1775:** అమెరికన్ రివల్యూషనరీ వార్ సమయంలో, 'జార్జి వాషింగ్టన్' ని, కాంటినెంటల్ ఆర్మీ కి, కమాండర్-ఇన్-ఛీఫ్ గా నియమించారు.
**1752:** వర్షం సమయాన వచ్చే సమయంలో కనిపించే మెరుపులు కరెంటు అని బెంజమిన్ ఫ్రాంక్లిన్ రుజువు చేసాడు.
**1667:** డాక్టర్ జీన్ బాప్టిస్టె డెనిస్ మొట్టమొదటిసారిగా గొర్రె నుండి మనిషి (15 సం.ల బాలుడు) కి 'రక్త మార్పిడి' చేసాడు.


### జననాలు

**1884:** తారక్‌నాథ్ దాస్, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన అంతర్జాతీయ విద్వాంసుడు. (మ.1958)
**1897:** పళ్లె పూర్ణప్రజ్ఞా చార్యులు గొప్ప కవి, పండితుడు, అవధాని.
**1916:** హెర్బర్ట్ సైమన్, ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత (మ.2001).
**1924:** ద్వారం భావనారాయణ రావు, వయొలిన్ విద్వాంసుడు, ద్వారం వెంకటస్వామి నాయుడు గారి కుమారుడు. (మ.2000)
**1939:** దస్తగిరి అచ్చుకట్ల చిన్న, సుషమ సాహిత్య మాసపత్రిక సంపాదకుడు.
**1974:** చక్రి, తెలుగు చలనచిత్ర సంగీత దర్శకుడు, రచయిత, గాయకుడు, నటుడు. (మ.2014)

### మరణాలు

**1942:** ఈద్పుగంటి రాఘవేంద్రరావు, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయవాది, బహుభాషా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి. **(జ.1890)**
**1949:** ఉళ్ళూర్ పరమేశ్వర అయ్యర్, మలయాళ కవి. **(జ.1877)**
**1975:** కె.ఎ.నీలకంఠ శాస్త్రి, దక్షిణ భారతదేశపు చరిత్రకారుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత. **(జ.1892)**
**1983:** శ్రీశ్రీ, తెలుగు జాతి గర్వించే మహాకవి, ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి. **(జ.1910)**
**2010:** మైనంపాటి వేంకటసుబ్రహ్మణ్యము, కవి, రచయిత, చిత్రకారుడు. **(జ.1926)**
**2022:** త్రినాథ్ రావ్ భారతదేశానికి చెందిన సినిమా నృత్య దర్శకుడు. **(జ.1953)**

(సేకరణ : తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి)







# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

- దుర్గంధం వెదజల్లుతున్న గ్రామాలు
- నేనే రాజు నేనే మంత్రి నంటున్న ప్రత్యేక అధికారులు
- వారికి వంత పాడుతున్న కార్యదర్శులు
- అధికారుల తీరుపై మండిపడుతున్న గ్రామస్తులు

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు)

రామడుగు మండలంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామాలలోకి వెళితే చాలు దుర్గంధంతో స్వాగతం పలుకుతున్నాయి. గ్రామాలలో సర్పంచుల పాలన కొనసాగినప్పుడు ఆ గ్రామ సర్పంచ్ ఉదయం లేవగానే చెత్త సేకరణ ట్రాక్టర్ ఈ వార్డుకు వెళ్లాలి తర్వాత ఆ వార్డుకు వెళ్లాలి అని అధికారులకు సూచనలు ఇస్తూ గ్రామాలను విజ్ఞత్తే సవాల్ అంటూ శు భ్రంగా ఉంచారు.ఎప్పుడైతే సర్పంచ్ల పదవీకాలం ముగిసిందో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన విధించినప్పటి నుండి గ్రామాలలో పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా తయారైంది. కొన్ని నెలలు గ్రామపంచాయతీ సిబ్బంది కి జీతాలు రాకపోవడంతో సిబ్బంది కూడా పారిశుద్ధ్య పనులు చేయడానికి సుముఖం చూపడంతో రోడ్ల పైన పోసిన చెత్త దుర్గంధం వెదజల్లే గ్రామాలు తయారైనాయి. గ్రామాలలో రోజువారి పర్యవేక్షించాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో మండల అధికారుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఇష్టారీతిన వ్యవహరిస్తున్న ప్రత్యేక అధికారులు

ప్రత్యేక అధికారుల పాలన ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి కొన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారులు మేమే రాజు మేమే మంత్రి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లి వెతుకుతున్నాయి. గ్రామాలలో సమస్యలు ఎక్కడ ఉన్నాయో చెప్పాల్సిన గ్రామ కార్యదర్శి ప్రత్యేక అధికారులకు వంత పాడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రోజువారి గ్రామాలకు వచ్చి పారిశుద్ధ్యం, చిత్త సేకరణపై ఆరా తీయాల్సిన అధికారులే వచ్చామా... చూసామా... వెళ్ళామా... అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామాలలో జనాలు ఆగ్రహిస్తున్నారు. ప్రభుత్వం పల్లెలు పచ్చదనంగా ఉన్నప్పుడు ఆ పల్లెలు అభివృద్ధి బాట పడుతుందని చెబుతున్న పెదచెవిన పెడుతున్నారని ప్రజలు చెబుతున్నారు. వీరి తీరును చూసి ప్రత్యేక అధికారుల పాలన మాకొద్దు అంటూ బహిరంగంగానే కొన్ని గ్రామాలలో కార్యదర్శిలకు గ్రామస్తులు చెబుతున్నారు.అలాగే ఓ గ్రామంలో రెండు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు లీకేజీ అయి రోడ్డు పైకి వచ్చి రోడ్లన్నీ బురదమయం అవుతున్న ఆ గ్రామ ప్రజలు సంబంధిత కార్యదర్శికి తెలియజేసిన భగీరథ డిపార్ట్మెంట్ గురించి నాకు ఏమీ తెలియదని సమాధానం చెప్పడం గ్రామస్తులను విస్మయానికి గురిచేసింది.ఇప్పటికైనా మండల అధికారులు ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శిలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల పారిశుద్ధ్య, తాగునీటిపై నివేదికలను తయారు చేయాల్సిందిగా ఆదేశించి, మండల అధికారులు గ్రామాలలో పర్యవేక్షించి పారిశుద్ధ్యం పై ఆరాధియాలని కోరుతున్నారు.

# ఆరేళ్ల బాలికపై రేప్

## అత్యాచారం చేసి ఆపై హత్య

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సుల్తానాబాద్: ఆరేళ్ల బాలికపై ఓ వ్యక్తి పైశాచికంగా అత్యాచారం చేసి ఆపై హతమార్చిన ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల పరిధిలోని కాట్నపల్లిలో చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బలరాం కొన్నాళ్లుగా కాట్నపల్లిలోని కూలీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆసిఫాబాద్ జిల్లా దాయిగాం గ్రామానికి చెందిన మహేశ్ దంపతులు అదే గ్రామంలోని రైస్ మిల్లులో పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. వాళ్లకు ఆరేళ్ల పాప కూడా ఉంది. అయితే.. బలరాం కళ్లు ఆ పాపపై పడ్డాయి. దీంతో గురువారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిద్రిస్తున్న పాపను బలరాం నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగట్టాడు. బాలిక బతికి ఉంటే విషయం ఎక్కడ బయటకు వస్తుందోనని భావించి స్పాట్‌లోనే గొంతు నులిమి దారుణంగా హతమార్చాడు. మృతదేహాన్ని గమనించి స్థానికులు తల్లిదండ్రులకు సమాచారం అందజేయగా వారు.. కూతురి మృతదేహంపై పడి బోరున విలపించారు. తమ కూతురిని హత్య చేసిన వాడిని ప్రాణాలతో వదలకూడదని, వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలని బాలిక తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.

## తెలుసుకుందాం

### బ్యాక్టీరియా, వైరస్‌ల మధ్య తేడా ఏమిటి?

బ్యాక్టీరియా, వైరస్‌ల మధ్య ప్రధానమైన ఒక తేడా వాటి పరిమాణం. బ్యాక్టీరియా వ్యాసం ఒక మైక్రోమీటర్ (మిల్లీమీటర్‌లో వెయ్యో వంతు) ఉంటే, వాటి పొడవు 1 నుంచి 3 మైక్రోమీటర్లు ఉంటుంది. అదే ఒక వైరస్ పొడవు 0.02 నుంచి 0.3 మైక్రోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇక బ్యాక్టీరియా స్వతంత్రంగా సంతానోత్పత్తి చేయగల సూక్ష్మజీవి. వైరస్ వాటి పునరుత్పత్తికి జీవమున్న వేరే కణాలపై ఆధారపడతాయి. వైరస్‌లలో ఒక రకమైన న్యూక్లియక్ యాసిడ్ మాత్రమే ఉండి, వాటి ప్రాజెనిక రూపం (%న్రవఆశీఎజూవ%) అయిన వాటి సంతతి డీఎన్ఏ లేదా ఆర్ఎన్ఏ మాత్రమే కలిగి ఉంటుంది. బ్యాక్టీరియా డీఎన్ఏలో జన్యు సంబంధిత సమాచారం పూర్తిగా ఉండడమే కాక, ఇతర జీవ ప్రక్రియలను కొనసాగించడానికి కావలసిన అన్ని రకాల ఆర్ఎన్ఏను కలిగి ఉంటుంది. బ్యాక్టీరియాను ఎదుర్కోవడం సులభం. ఎందుకంటే వాటి జీవప్రక్రియ (%ఎమ్ఎశీశ్రీఱంఎ%)ను యాంటీబయోటిక్స్ మందులతో అంతమొందించి చంపవచ్చు. వైరస్‌ల ఉత్పత్తి వేరే కణాల జీవ ప్రక్రియపై ఆధారపడి ఉండడంతో, వాటిపై యాంటీబయోటిక్స్ పనిచేయవు. ప్రస్తుత కాలంలో వైరస్‌లను అంతమొందించడానికి ఏవో కొన్ని మందులను మాత్రమే కనిపెట్టగలిగారు.

(సేకరణ : తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి)

# అంతరించిపోతున్న ఆరుద్రలు..

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ఆంగ్లంలో రెడ్ వెల్వెట్ మైట్ గా పిలిచే ఈ ఆరుద్ర పురుగులు పర్యావరణ నేస్తాలు.... ఇవి నేలను గుల్లబారేలా చేసి పంటలకు పోషకాలను అందజేయడంలో సహాయకంగా పనిచేస్తాయి . ఇవి కనిపించడాన్ని రైతులు శుభసూచకంగా భావిస్తారు. వీటిని శాస్త్రీయంగా క్రోమ్ బైడియం గ్రాండ్ సీమం పేరుతో వ్యవహరిస్తారు. ఈ అందమైన మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే బిలబిలమంటూ కుప్పలు కుప్పలుగా కనిపిస్తాయి. ఇసుక నెలలో బొరియలు చేసుకుంటూ అందులోనే జీవిస్తూ తోలకరి వర్షాలకి బయటకు వచ్చేవే ఆరుద్ర పురుగులు. ఇవి నేలలోని సూక్ష్మ క్రిములను పట్టి భోంచేస్తూ రైతులకు మేలు చేసేవి. ఇలా అలా బయటకు వచ్చినప్పుడు వర్షానికి తడిచి నల్లని భూమి మీద ఆకుపచ్చని గీతాలు లాంటి గడ్డిమీద ఎర్రని చుక్కలు అద్దినట్లుగా అనిపించే ఈ దృశ్యం ఎంతో హృద్యంగా అనిపిస్తుందో.. చెప్పలేము. ఇంత విశిష్టత కలిగిన ఆరుద్ర పురుగులు నెమ్మదిగా అంతరించే దశకు చేరుకుంటున్నాయి. పొలాలలో మితిమీరిన క్రిమి సంహారక మందులు వాడడమే దీనికి ముఖ్య కారణం. ఈ మధ్యకాలంలో మరో ప్రమాదకరమైన ధోరణి ఛత్తీస్ గడ్ మరియు తెలుగు రాష్ట్రాల్లో చోటుచేసుకుంది. కీటకాలను కిలోల లెక్కన కొందరు ఏజెంట్లు కొనటానికి బయలుదేరారు. వీటిని సేకరించి పక్షవాతం రోగులకు వాడే తైలంలోనూ, లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఆయుర్వేద మందులలో వాడుతారు. అరబ్ దేశాలలో వాడే పాన్‌లలో కూడా ఈ పురుగుల్ని వాడుతుంటారని తెలిసింది. దీనినే కొన్నిచోట్ల పట్టుపురుగు అని, చందమామ పురుగు అని, లేడి బర్డ్ అని, ఇంద్రగోపాల పురుగు అని కూడా అంటారు. చాలాచాలా నామ దేయాలు ఉన్నాయి. పురుగు



చూడడానికి అంగుళం సైజులో ఉండి ఎర్రని మక్మల్ బట్టతో చేసిన బొమ్మ లాంటి పురుగు అనేలా ఉంటుంది. ముట్టుకుంటేనే అత్తిపత్తి చెట్టు ఆకుల ముడుచుకుపోయే స్వభావం ఆరుద్ర పురుగులు కలిగి వుంటాయి. వీటిని వరుణ దేవుడికి ప్రతిరూపంగా చాలామంది భావిస్తారు. ఈ పురుగులు భూమి లోపల ఎక్కువ కాలం నివసిస్తాయి. వర్షం పడగానే ఆరుద్ర పురుగులు బయటకు వస్తాయి. ఆరుద్ర పురుగులపై కొన్ని సామెతలు కూడా ఈ రోజుల్లో వాడుకలో ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో వీటిని లక్ష్మీదేవిగా భావించి పూజలు చేస్తుంటారు కూడా. ఆరుద్ర పురుగులు చూడడానికి చాలా అందంగా ఉంటాయి. ఇవి పంటలకు ఎటువంటి హాని చేయవు కూడా.

# దర్జీకి సన్మానం



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మనం కట్టుకునే వాటిని కుట్టే నేర్పరితనం దర్జీకి మాత్రమే ఉంటుంది. జాతీయ కుట్టుమిషన్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం బెజ్జంకిలో వివిధ సంఘాల నాయకులు పలువురు, 40 సంవత్సరాలకు పైగా దర్జీ వృత్తిలో కొనసాగుతున్న శీలం సత్తయ్యను శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీధర్ పెద్దన్న, బీఆర్ఎస్ పార్టీ నేతలు గుబిరే మల్లేశం, ఐలేని నరసింహారెడ్డి, బండి రమేష్ యాదవ్, కల్లూరి రవి యాదవ్, గౌడ సంఘం నాయకులు బొనగం లక్ష్మీనారాయణ గౌడ్, రాజేశం గౌడ్ తదితరులు ఉన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించను..






## పథకాలను అధికారులు ప్రజలకు చేరవేయాలి

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించనని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం రామడుగు మండల కేంద్రంలో ఎంపీపీ హరీష్ అధ్యక్షాన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రజలకు అవగాహన కలిగించి వారికి చేరవేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలని దానికోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2000 కోట్లను మంజూరు చేశారని అన్నారు. రైతులు బ్యాంకుల వద్ద తీసుకున్న అప్పును ఆగస్టు 15వ తారీకు లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. చిట్ట చివరి సర్వసభ్య సమావేశం కావడంతో గ్రామాలలోని సమస్యలను ఎంపీటీసీలు లేవనెత్తారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ఎడవల్లి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గోపాల్ రావు పేట గ్రామానికి సస్పెండ్ అయిన కార్యదర్శి తో గ్రామస్థులు సతమతం అవుతుందని విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు సుకూర్, ఎంపీడీవో రాజేశ్వరి, పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఇన్ఫెక్షన్ నివారణ కోసం మిస్త్రువల్ కప్స్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** గ్రామీణ ప్రాంత మహిళలు రుతుస్రావ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వాటి అవగాహన గురించి బాలవికాస సమితి ప్రాజెక్టు కోఆర్డినేటర్ వసంత విపులంగా వివరించి అవగాహన కల్పించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం బెజ్జంకి క్రాస్ రోడ్ లోని బాలవికాస సమితి కేంద్రంలో మహిళలకు ఇన్ఫెక్షన్ల నివారణ కొరకు మిన్స్టువల్ కప్స్ వాడకం, వాటి వినియోగం, క్యాన్సర్ బారిన మహిళలు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మహిళలకు సవరివరంగా తెలిపినారు. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం లో బాలవికాసమితి సెంటర్ ను అక్కడి తాజా మాజీ సర్పంచ్ బేతేల్లి సమత రాజేందర్ రెడ్డి చొరవతో 30 మందితో ఇటీవల ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కప్స్ వినియోగంతో పర్యావరణానికి, ప్రకృతికి ఎలాంటి హాని జరగకుండా ఉంటుందన్నారు. అనంతరం వాటిని సమావేశంలో పాల్గొన్న మహిళలందరికీ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సమావేశంలో బాలవికాస సమితి టీం మేనేజర్ అన్నా మేరీ, సుజాత, గుండ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ బేతేల్లి సమతా రాజేందర్ రెడ్డి, బెజ్జంకి మండలంలోని పలువురు బాలవికాస సమితి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలి

## జడ్పీ సర్వసభ్య సమావేశంలో చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ పిలుపునిచ్చారు. జడ్పీ సర్వసభ్య సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని, వారికి సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రతలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయించాలని సూచించారు. అంతకుముందు ఆయా శాఖల అధికారులు తమ శాఖ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీ.ఎఫ్.ఓ బాలమణి, జడ్పీ సీఈవో ఉమా రాణి ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



### వాత్సల్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# రక్తదాన శిబిరం



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఈరోజు సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం వాత్సల్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు ఈరోజు రక్తదానం చేయాలని బ్లడ్ బ్యాంక్ మరియు వాత్సల్య ఫౌండేషన్ ద్వారా ఒక పిలుపునివ్వగా సుమారు 50 మంది యువకులు స్పందించి, స్వచ్ఛందంగా సివిల్ హాస్పిటల్‌కి వచ్చేసి రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేషంట్లకి చికిత్స నిమిత్తం రక్తం కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నటువంటి పేద ప్రజలకు రక్తం అందించి, వారి ప్రాణాలను కాపాడాలనే ఒక ఉద్దేశంతో 3సంవత్సరాల క్రితం వాత్సల్య ఫౌండేషన్ స్థాపించి ఇప్పటివరకు 2000కు పైగా సభ్యులు రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిని రక్షించటం జరిగిందని ఫౌండేషన్ అధ్యక్షులు బొడ్డు తిరుపతి తెలిపారు. కేవలం సిరిసిల్లలోనే కాకుండా కరీంనగర్, సిద్దిపేట, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో కూడా అందుబాటులో ఉన్నటువంటి వాత్సల్య ఫౌండే షన్ సభ్యులు స్వచ్ఛందంగా వెళ్లి రక్తదానం కూడా చేయడం జరిగిందని, ముందు ముందు ఇంకా సేవలు విస్తరిస్తామని అధ్యక్షులు బొడ్డు తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓడీ లక్ష్మీనారాయణ, మెడికల్ ఆఫీసర్, బ్లడ్ బ్యాంక్ బృందంతోపాటు వాత్సల్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ రోజు రక్తదానం చేసినటువంటి వాత్సల్య ఫౌండేషన్ యువకులందరికి సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ వైద్యాధికారులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వాత్సల్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆకారపు సుధాకర్ అధ్యక్షులు బొడ్డు బొడ్డు తిరుపతి ప్రచార కార్యదర్శి పల్లి ప్రశాంత్, ప్రేమ్ కుమార్ గారు విజయ్ కుమార్ గార్లు అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసారు.

## 15న కలెక్టరేట్‌లో లాటరీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** బెస్ట్ అవైలేబుల్ స్కూల్స్ నందు 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్)లో ప్రవేశానికి ఈనెల 15న ఉదయం 11.00 గంటలకు లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్లు సిరిసిల్ల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సారినికి గాను బెస్ట్ అవైలెటుల్ స్కూల్స్ నందు 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్) ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి జిల్లాకు కేటాయించిన సీట్లు 1వ తరగతి ఉదయం 11.00 గంటలకు జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియమ్ లో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకున్న సంబంధిత విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనాలని కోరారు.

## అంధుల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉత్తర తెలంగాణ జిల్లాలలోని అంధ విద్యార్థుల కొరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా, మల్కాపూర్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవట్లు ప్రిన్సిపాల్ బి.నర్మద్ తెలిపారు. ఈ పాఠశాలలో 1 నుండి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియంలో భోదించబడునని పేర్కొన్నారు. ఉచితంగా విద్య, భోజన వసత్తి అందించబడును. విద్యతో పాటు ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో రూపొందించిన కంప్యూటర్ శిక్షణలో, వివిధ కళల్లో శిక్షణ అందించబడునని బి.నర్మద్ తెలిపారు.



TELANGANA CAPITAL cinema

# మృణాల్.. జిగేల్..

'సీతా రామం', 'హాయ్ నాన్న' వంటి బ్లాక్‌బస్టర్‌లతో టాలీవుడ్‌లో దూసుకుపోతున్న వర్ధమాన తార మృణాల్ ఠాకూర్ ది పికాక్ మ్యాగజైన్ డిజిటల్ కవర్‌పై ఇలా దర్శనమిచ్చింనది. మృనాల్ యొక్క అద్భుతమైన కెరీర్ టెలివిజన్‌తో 18వ ఏట ప్రారంభమైంది. 'లవ్ సోనియా'లో అద్వితీయమైన నటనతో సినిమాలకు ఆమె పరివర్తన, ఆమె ప్రతిభావంతులైన నటిగానే కాకుండా శాశ్వత ముద్ర వేసే వ్యక్తిగా స్థిరపడింది. ఆమె హిందీ సినిమాల్లోనే కాకుండా తెలుగు చిత్రాలలో కూడా తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పరుచుకుంది. అసాధారణమైన కథాకథనాలతో నిలకడగా ప్రాజెక్ట్‌లను ఆకర్షిస్తుంది. నిరంతర వృద్ధిపై దృష్టి సారించిన మృనాల్ విభిన్న శైలి మరియు ఆకర్షణీయమైన పాత్రలను అన్వేషించడానికి ప్రయత్నిస్తారు. ఆమె ఆలోచనలను లోతుగా పరిశోధించడానికి, ది పికాక్ మ్యాగజైన్ డిజిటల్ కవర్ స్టోరీలోకి వెళ్లండి.